01ATP18F_01ATP18F.qxd 18-05-2026 PM 11:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 19 మే 2026 పేజీలు : 04

# నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు..!

- రూ.50 లక్షల బొమ్మ నోట్లు స్వాధీనం
- అసలు నోట్ల ఆశ చూపి నిందితుల బురిడీ
- ఖాకీ దుస్తుల్లో వచ్చి బెదిరించేందుకు పక్కా స్కెచ్
- ఐదుగురు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్




వివరాలు వెల్లడిస్తున్న దృశ్యం , స్వాధీనం చేసుకున్న టాయ్ నోట్లు

**లేపాక్షి, మే 18 ప్రభాతవార్త**

తక్కువ కాలంలో ఎక్కువ సొమ్ము సంపాదించాలనే దురాశతో, అమాయకులకు "బొమ్మ నోట్లు" అంటగట్టి మోసం చేసేందుకు సిద్ధమైన ఒక అంతర్రాష్ట్ర ముఠాను లేపాక్షి ఎస్ఐ నరేంద్ర పోలీసు సిబ్బందితో చాకచక్యంగా అరెస్ట్ చేసినట్లు సిఐలు రాజగోపాల్‌నాయుడు, కరీం, జనార్ధన్, ఆంజనేయులు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. లేపాక్షి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఒక లక్ష అసలు నోట్లు ఇస్తే పది లక్షల నకిలీ కరెన్సీ ఇస్తామంటూ బురిడీ కొట్టిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠా ఆదివారం లేపాక్షి పోలీసులకు చిక్కింది. వారి నుంచి 50 లక్షల విలువైన టాయ్ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ఎస్పి ఎస్.సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం మధ్యాహ్నం లేపాక్షి ఎస్ఐ ఎస్.నరేంద్ర, సిబ్బంది కలిసి కొండూరు క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా వస్తున్న స్కార్పియో వాహనాన్ని ఆపి సోదా చేయగా, లోపల బ్యాగుల్లో కట్టల కొద్దీ "చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" అని రాసి ఉన్న టాయ్ కరెన్సీ నోట్లు బయటపడ్డాయి. దీంతో నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఈముఠాప్లాన్ చాలా విచిత్రంగా ఉంది. ప్రధాన నిందితుడు వెంకటేష్ పోలీసు అధికారుల వేషంలో బాధితులను భయపెట్టాలని పథకం వేశాడు. తానే స్వయంగా డిఎస్పిగా, మరో నిందితుడు చంద్రమోహన్ ఎస్ఐగా దుస్తులు వేసుకుని, డీల్ జరిగే చోటికి వచ్చి అసలు పోలీసులమని నమ్మించి బాధితుల వద్ద ఉన్న నగదును లాక్కోవాలని స్కెచ్ వేశారు. ఇందుకోసం ఖాకీ దుస్తులు, క్యాప్, సంకెళ్లు కూడా సిద్ధం చేసుకున్నారు.



స్వాధీనం చేసుకున్న స్కార్పియో వాహనం, కౌంటింగ్ మెషిన్, పోలీసు యూనిఫాం, సంకెళ్లు

**పరారీలో సూత్రధారి :**

ఈ టాయ్ కరెన్సీని సరఫరా చేసిన తిరుపతికి చెందిన ప్రసాద్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు ముమ్మరం చేశామని సిఐలు తెలిపారు. ఈ కేసును ఛేదించిన ఎస్డీపీఓ కె.వి.మహేష్, సిఐలు అంజనేయులు, జనార్ధన్, ఎస్ఐ నరేంద్రలను జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# ఈస్కూటర్ పై జిల్లా కలెక్టర్ .. బస్సులో జాయింట్ కలెక్టర్

## ప్రధాని, ముఖ్యమంత్రి పిలుపుతో మేము సైతం అంటూ..

**శ్రీ సత్యసాయి జిల్లా, మే 18, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్‌ప్రసాద్, జాయింట్‌కలెక్టర్ మోర్య భరద్వాజలు వినూత్నంగా విధులకు హాజరయ్యారు. డీజిల్, పెట్రోల్ వాడకాన్ని తగ్గించి, కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలనే సందేశంతో వారు ఖినోవెహికల్ డేఖి పాటించారు. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపుకార్యాలయంనుండి కలెక్టరేట్ కార్యాలయం వరకుస్వయంగా ఎలక్ట్రిక్ స్కూటర్ నడుపుకుంటూ వచ్చారు. అలాగే జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ తనక్యాంపు కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ఏపీఎస్ఆర్టీసీ బస్సులో సామాన్య ప్రయాణికుడిలా ప్రయాణించారు. బస్సులో ప్రయాణించి కలెక్టరేట్‌కు చేరుకున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు నేరుగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్‌కు చేరుకుని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ , జాయింట్‌కలెక్టర్లు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, భవిష్యత్తు తరాలకు ఇంధనాన్ని ఆదా చేయడానికి ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒక్క రోజైనా వ్యక్తిగత వాహనాలను పక్కన పెట్టి, ఎలక్ట్రిక్ వాహనాలను లేదా ప్రజా రవాణాను వినియోగించాలని పిలు పునిచ్చారు. కలెక్టర్ స్వయంగా ఈస్కూటర్‌పై, జెసి ఆర్టిసి బస్సులో రావడంపై కలెక్టరేట్ సిబ్బంది, ప్రజల నుండి విశేష స్పందన లభించింది.




ఈ బైక్ పై కలెక్టరేట్ వస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ , ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్

# వార్డుల విభజన ప్రక్రియ సరిహద్దులను సరిచూసుకోండి

- నేటి నుంచి మే 24 స్వర్ణవార్డుల ఎదుట ప్రదర్శింపబడును.
- నగరపాలక సంస్థ కమిషనరు ఎం.జశ్వంతరావు



నగరపాలక సంస్థ కమిషనరు ఎం.జశ్వంతరావు

**అనంతపురం, మే 18, ప్రభాతవార్త**

నగరంలో ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లను 62 డివిజన్లగా మార్పు చేస్తూ ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడింది. ఈ మేరకు విభజన ప్రక్రియ సరిహద్దులను నగర ప్రజలు ఆయా స్వర్ణవార్డులలో పరిశీలించుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 24వ తేదీ లోపల నగరపాలక సంస్థలో సంప్రదించాలని నగరపాలక సంస్థ కమిషనరు ఎం.జశ్వంతరావు విజ్ఞప్తి చేశారు.

# అర్జీల పరిష్కారమే లక్ష్యం

## 133 పిటిషన్లు స్వీకరించిన ఎస్పీ



ఫిర్యాదుదారుల సమస్యలను వింటున్న జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైమ్ 18 ప్రభాతవార్త చట్టపరిధిలో ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ జగదీష్ స్పష్టం చేసారు. సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఖిపబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్‌ఖిలో స్వయంగా బాధితుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఓపికగా విని, వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయి అధికారులకు ఫోన్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణ ఆదేశాలు జారీ చేసారు. అర్జీదారులు వారి సహాయకుల సౌకర్యార్థం ఇస్కాన్ సంస్థ సహకారంతో ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. మానవీయ కోణంలో అర్జీదారులకు, వారి కుటుంబ సభ్యులకు స్వయంగా భోజనాలు వడ్డించిన పోలీస్ అధికారులు. పోలీసుల సానుకూల స్పందన, ఆతిథ్యంపై ప్రజల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం మహిళా డీఎస్పీ మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా: మంత్రి సవిత

## త్వరలో రూ.18 కోట్లతో పరిగిలో రహదారులకు భూమిపూజ..

**పరిగి, మే 18( ప్రభాత వార్త):**

శ్రీరంగరాజుపల్లికి రోడ్డు నిర్మించిన తర్వాతే గ్రామంలోకి వస్తానని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సోమవారం రూ.3.50 కోట్లతో చేపట్టిన పరిగిశ్రీరంగరాజుపల్లి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. "ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దీవెనలతో నియోజకవర్గంలో విస్తృతంగా రోడ్లు నిర్మిస్తున్నాం" అని పేర్కొన్నారు. రూ.18 కోట్లతో మరిన్ని రోడ్లు: త్వరలోనే పరిగి నియోజకవర్గంలో రూ.18 కోట్లతో పలు రహదారులకు భూమిపూజ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ..రోడ్డు...నిధులు.. పరిగి సిరికోళం ..3.00 కోట్లు సోమం దేవపల్లి రోడ్డు ఊటుకూరు .3.80 కోట్లు ఆనందపురం సంగమేశ్వరం ..3.20 కోట్లు పరిగి హిందూపురం వయా స్టేట్ బోర్డర్..4.11 కోట్లు ఊటుకూరు టీడీపల్లి ..2.10 కోట్లు మదిగిరి చెర్లోపల్లి .0.82 కోట్లు శ్రీరంగరాజుపల్లి చెర్లోపల్లి వీటితో పాటు ఎస్సీ, బీసీ హాస్టళ్ల మంజూరు, బీసీ హాస్టల్‌కు శాశ్వత భవన నిర్మాణం, జలజీవన్ మిషన్ కింద వాటర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు చేస్తున్నామ న్నారు.

**వృద్ధురాలి కోరిక తీర్చా :** గత ఎన్నికల ప్రచారంలో శ్రీరంగరాజుపల్లికి చెందిన వృద్ధురాలు గ్రామానికి రోడ్డు లేక గర్భిణులు, విద్యార్థులు, రైతు లు ఇబ్బంది పడుతున్నారని, తమ ఊరి అబ్బాయిలకు పిల్లని వ్వడానికి కూడా ఎవరూ ముం దుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారని మంత్రి గుర్తుచేశారు. "ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం రూ.3.50 కోట్లతో రోడ్డు నిర్మిస్తున్నాం" అని తెలిపారు. పుట్టపర్తిలో యుద్ధ విమానాల తయారీ ఫ్యాక్టరీతో వేలాది ఉద్యోగాలు రానున్నాయని, పెన్షన్లు, మహిళలకు ఫ్రీ బస్, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



భూమి పూజలో భాగంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి

# కరోనా కాలంలోనూ పెట్రో ధరలు తగ్గించని కర్కోటకుడు జగన్

- పెట్రో ఉత్పత్తులపై నిరసన వ్యక్తం చేసే నైతిక హక్కు వైసీపీకి లేదు
- ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కొత్త పన్నులు వేయలేదు
- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ ధ్వజం



**అనంతపురం, మే 18, (ప్రభాతవార్త బ్యూరో)**

పెట్రో ఉత్పత్తుల ధరలపై నిరసన వ్యక్తం చేసే నైతిక హక్కు వైసీపీకి ఏమాత్రం లేనేలేదని ప్రభుత్వ విప్, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం వైసీపీ నిర్వహించిన నిరసన కార్యక్రమాలపై ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో దేశంలోని అనేక రాష్ట్రాలు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాయని, అయితే అప్పటి వైసీపీ ప్రభుత్వం మాత్రం ప్రజల ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. ధరలు తగ్గించని ఏకైక రాష్ట్రంగా అప్పట్లో ఆంధ్రప్రదేశ్ నిలిచిందన్నారు. అంతటి కర్కోటక పాలకుడిగా జగన్ వ్యవహరించారని విమర్శించారు. 2019లో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలు పెంచిన సందర్భంలోనూ, అప్పటి సీఎం. నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లీటర్‌కు రూ.2 తగ్గించి ప్రజలకు కొంత ఉపశమనం కలిగించిందని గుర్తుచేశారు. కానీ తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై సెస్, వ్యాట్ పేర్లతో అదనపు పన్నులు విధించి ప్రజలపై అధిక భారం మోపిందని ఆరోపించారు. పెట్రోల్‌పై రూ.8.59, డీజిల్‌పై రూ.6.48 వరకు అదనపు భారం అప్పట్లో వేసిందని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ పన్నులను తగ్గించాలని అనుకున్నా, అప్పటి ఆర్థిక విధానాల కారణంగా వీలుకావడం లేదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం రెండేళ్లలోనే పెట్రోల్ ధర లీటరుకు సుమారు రూ.40, డీజిల్ ధర రూ.30 వరకు పెరిగిందని వివరించారు. 2019 మే లో పెట్రోల్ రూ.76, డీజిల్ రూ.68 ఉండగా, 2021 ఆగస్టు నాటికి అవి వరుసగా రూ.107, రూ.99కు చేరుకోవడం జగన్ ప్రభుత్వ దుర్మార్గ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలపై కొత్త పన్నులు మోపలేదని స్పష్టం చేశారు. 2024 జూన్‌లో పెట్రోల్ ధర రూ.110, డీజిల్ ధర రూ.99 ఉండగా, పశ్చిమాసియా యుద్ధం కారణంగా అవి వరుసగా రూ.113, రూ.101కు చేరాయని, అంటే పెట్రోల్‌పై రూ.3, డీజిల్‌పై రూ.2 పెరిగిందని తెలిపారు. పెట్రో ఉత్పత్తుల ధరల విషయంలో గతంలో వైసీపీ ప్రభుత్వం విధ్వంసకర విధానాలు అమలు చేసి, ఇప్పుడు అదే అంశంపై కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రజలను మభ్యపెట్టే రాజకీయ ప్రయత్నమని కాలవ శ్రీనివాసులు విమర్శించారు.

# పిజిఆర్ఎస్ సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపించాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజలతో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ మే 18 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక , రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 534 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిఈఓ ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజునాయుడు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డిసిఓ అరుణకుమారి, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# నేటి నుంచి 25వ తేదీ వరకు జన్ భాగిదరి క్యాంపెయిన్

## - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



పోస్టర్లు అవిష్కరించిన కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్ మే 18 ప్రభాతవార్త**

ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు జన్ భాగిదరి సబ్సే దూర్, సబ్సే పెహలే క్యాంపెయిన్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం డిటిడబ్ల్యుఓ ఆధ్వర్యంలో జన్ భాగిదరి సబ్సే దూర్, సబ్సే పెహలే క్యాంపెయిన్‌కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనులు పొందిన లబ్ధిపై ఐఇసి ఆక్టివిటీలు చేపట్టాలని, ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయమహా అభియాన్, ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్‌ఉత్కర్ష అభియాన్‌కింద పొందే ప్రయోజనాలగురించి తెలియజేయాలన్నారు. ఈనెల 18వ తేదీన జన్‌భాగిదరి కార్యక్రమం ప్రారంభిస్తుండగా, 19నుంచి 25వ తేదీ వరకు గ్రామాలలో సంతృప్తి స్థాయిలో ప్లాంటేషన్ డ్రైవ్ లు చేపట్టాలని, గ్రామ స్థాయిలో ప్రతిరోజూ విస్తృత శిబిరాలు మరియు ఆరోగ్య పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేయాలని, 20వ తేదీన క్షేత్ర స్థాయిలో అధికారులు, ఆది కర్మయోగులు మరియు స్వచ్ఛంద సంస్థలచే గ్రామాలలో ట్రాన్సెక్ట్ వాక్‌లను నిర్వహించడం చేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అన్ని శాఖల అధికారులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# నేడు మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 113 వ జయంతి

## కల్లూరు లో ఘనంగా జయంతి వేడుకలకు ఏర్పాట్లు



**అనంతపురం, మే 18, (ప్రభాతవార్త బ్యూరో)**

భారతదేశ మాజీ రాష్ట్రపతి, అజాతశత్రువు, దివంగత నీలం సంజీవరెడ్డి 113వ జయంతిని పురస్కరించుకొని మే 19వ తేదీన ఉదయం 9 .45 గంటలకు గార్లదిన్నె మండలం కల్లూరులో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏడీసీసీ బ్యాంక్ మాజీ అధ్యక్షులు తరిమేల కోనారెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే అనంతపురం నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లో మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి విగ్రహం వద్ద జయంతి వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. కల్లూరులో మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేయడంతో కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకోనున్నారు. ఈ సందర్భంగా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నీలం సంజీవరెడ్డి జీవిత విశేషాలను క్లుప్తంగా తెలుసుకుందాం. తన అపార తెలివితేటలతో ముఖ్యమంత్రి నుంచి రాష్ట్రపతి వరకు ఐదు కీలక పదవులు అనుభవించి అనంతపురం జిల్లాకు ఎంతో గుర్తింపు తీసుకొచ్చారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి 1913 మే 19న అనంతపురం జిల్లా ఇల్లూరు గ్రామంలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. చిన్నతనం నుంచే దేశభక్తి, నాయకత్వ లక్షణాలు కలిగిన ఆయన మహాత్మా గాంధీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలోకి అడుగుపెట్టారు. క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొని జైలు శిక్షను కూడా అనుభవించారు.

**నీలం సంజీవరెడ్డి తలపెట్టిన ప్రతి పనిలోనూ నిబద్ధతను చాటుకుంటూ, దేశంలోనే అత్యున్నత పదవులను అధిరోహించారు:**

ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి గా 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు, నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా సేవలందించే భాగ్యం ఆయనకే దక్కింది. రాష్ట్ర అభివృద్ధికి, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆయన ఎంతో కృషి చేశారు. రెండు సార్లు లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన ఆయన, సభను అత్యంత నిష్పక్షపాతంగా నడిపి అందరి ప్రశంసలు అందుకున్నారు. స్పీకర్ పదవికి వన్నె తెచ్చేందుకు తన పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన గొప్ప సంప్రదాయాన్ని ఆయన నెలకొల్పారు. భారత దేశ చరిత్రలోనే ఎవరూ సాధించని విధంగా, 1977లో అందరి మద్దతుతో ఏకగ్రీవంగా భారత రాష్ట్రపతిగా ఎన్నికై చరిత్ర సృష్టించారు.

**ఆదర్శప్రాయమైన జీవితం**

పదవులు ఉన్నా, లేకపోయినా నిరాడంబరంగా జీవించడం నీలం సంజీవరెడ్డి ను చూసి నేర్చుకోవాలి. రాష్ట్రపతిగా ఉన్న కాలంలో కూడా ఆయన ఎంతో సాదాసీదాగా ఉంటూ, రాష్ట్రపతి భవన్‌కు వచ్చే జీతంలో ఎక్కువ భాగాన్ని ప్రభుత్వానికే తిరిగి ఇచ్చేసిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనది.

**ఏడీసీసీ బ్యాంకు మాజీ అధ్యక్షులు తరిమల కోనారెడ్డి మాటల్లో:** అనంతపురం జిల్లా కరువు నేలపై పుట్టి, దేశ ప్రథమ పౌరుడిగా ఎదిగిన నీలం సంజీవరెడ్డి మనందరికీ స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను, విలువలతో కూడిన రాజకీయాలను నేటి తరానికి చాటిచెప్పేందుకే గార్లదిన్నె మండలం కల్లూరులో ఈనెల 19 తేదీ ఉదయం ప్రత్యేక జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నాం. ఈ మే 19న జరిగే జయంతి వేడుకలకు ప్రజలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం.

02ATP27_02ATP27.qxd 18-05-2026 PM 10:50 Page 1



## రైతులకు తక్షణ పరిష్కారం చూపాలి

డి.హిరెహాళ్ మే 18 ప్రభాతవార్త



రైతుల సమస్యలపై తహశిల్దార్‌తో చర్చిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ సమస్యలను పట్టణం పరిష్కరించి న్యాయం చేయాలని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి తహసిల్దార్ కు సూచించారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ సాకే శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పాల్గొని రైతుల వినుతులను పరిశీలించి సమస్యలతో పి జి ఆర్ ఎస్ కు విచ్చేసిన రైతులను విచారించ సమాచారం తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన తహసిల్దార్ ను కలుసుకొని పలువురు రైతులు, ప్రజల సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి వివరించి పరిష్కారం కు సాధ్యమైన సమస్యలను తక్షణం పరిష్కరించి వారికి న్యాయం చేకూర్చాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని చెర్లోపల్లి, నాగలాపురం తదితర గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ వివాద సమస్యలను పరిష్కరించి బాధిత రైతులకు ఇబ్బందులు తొలగించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తహసిల్దార్ ను కోరారు. గతంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సమస్యలపై రైతులు, ప్రజలు అందించిన అర్జీలు ఎన్ని పరిష్కరించారని విచారించి పరిష్కారం కాని సమస్యలను తిరిగి ప్రజా దర్బార్ ఏర్పాటు చేసే లోగా పరిష్కరించాలని ఆయన తాసిల్దార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తో పాటు పలువురు తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించండి

డి.హిరెహాళ్ మే 18 ప్రభాతవార్త



ఎంపీడీవోకు వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, స్వచ్ఛభారత్ కార్మికులకు బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని సిఐటియు జిల్లా సభ్యుడు నాయకుల లోకేష్ డిమాండ్ చేస్తూ ఎంపీడీవో దాస్ నాయక్, డిప్యూటీ ఎంపీడీవో యోగానంద లకు కార్మికులతో కలిసి వినతిపత్రం అందించారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో కార్మికులతో కలిసి ఆయన ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తూ కార్మికులకు తక్షణం వేతనాలు అందేలా చర్యలు చేపట్టి న్యాయం చేకూర్చి వారి కుటుంబాలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలలో పనులు చేస్తున్న పారిశుద్ధ్య, స్వచ్ఛభారత్ కార్మికులకు నెలల తరబడి వేతనాలు అందకపోవడం వల్ల ఆయా కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులకు చెల్లిస్తున్న రూ. 6 వేలు అరకొర వేతనాన్ని కూడా ప్రతినెల సక్రమంగ చెల్లించకుండ నెలల తరబడి బకాయిలు పెట్టడంతో వారు కుటుంబాలను ఏ విధంగ పోషించుకుంటారో అధికారులు సమాధానం చెప్పాలని సిఐటియు ప్రశ్నిస్తున్నదన్నారు. ప్రతిరోజు తెల్లవారుజామునే చెత్త తొలగింపు, మురుగునీటి కాలువలు శుభ్రపరచడం, మరుగుదొడ్ల పరిశుభ్రత వంటి క్లిష్టమైన పనులు చేస్తున్న ఇలాంటి కార్మికులకు నెలల తరబడి వేతనాలు బకాయిలు పెట్టడం ఎంత మేరకు సమంజసమన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి జిల్లా స్థాయి అధికారులతో చర్చించి తక్షణమే మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పనులు చేస్తున్న పారిశుద్ధ్య, స్వచ్ఛభారత్ కార్మికులకు బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో వారికి వేతనాలు మంజూరు చేసే వరకు కార్మికులతో కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ, రాము, రుద్ర, శివన్న, భీమప్ప తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో గుర్తుతెలియని వ్యక్తి మృతి

గుత్తి, మే 18 ప్రభాతవార్త



విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన దృశ్యం

గుత్తి శివారు ప్రాంతంలోని బసినేపల్లి సమీపంలో ఓ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద 40 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. మృతుడు ఏ ప్రాంతం వాడో తెలియరాలేదు. బహుశా తోటలో దొంగతనానికి వచ్చి మరణించి ఉండవచ్చునని స్థానికులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్‌బాబు మాట్లాడుతూ మృతుడు 5 అడుగుల పొడవు ఉండి చామన చాయ ఉంటాడని, ఎడమ కంటి కింద నల్లటి మచ్చ ఉందని, ఆరెంజ్ కలర్‌పై నలుపు రంగు చుక్కలు డిజైన్ కలిగిన బూడిద రంగు లోయర్ ప్యాంటు వేసుకున్నాడని తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసినవారు సిఐ సెల్ నెంబర్ 9346010582, ఎస్ఐ సెల్ నెంబర్ 9346917082కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

## చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

సోమందేపల్లి మే 18 ప్రభాతవార్త



తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న చేనేత కార్మికులు

రాష్ట్రంలో వ్యవసాయం రంగం తర్వాత రెండవ వృత్తి అయినటువంటి చేనేత వృత్తి అయినా చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ చేనేత కార్మికులు సోమవారం మండల తాసిల్దా ర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి జింక నాగరాజు, మాట్లాడుతూ చేనేత ముడి సరుకులు అయిన వార్పు, జరీ, రేషం, తదితర ముడిసరకులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని చేనేత చీరలు కొనుగోలు లేకపోవడంతో గిట్టుబాటు ధర లేదని దీంతో చేనేత వ్యవస్థ రోజురోజుకీ సంక్షోభంలో కూరుకు పోతుందని కూటమి ప్రభుత్వం చేనేతలకు అమలు చేస్తానన్న హామీలైన ప్రతి చేనేత కార్మికులకు నేతన్న నేస్తం 25వేల రూపాయలు, 50 సంవత్సరాలు నిండిన నేత కార్మికులకు వృద్ధాప పింఛన్, ఇల్లు లేని పేద చేనేతలకు ఇంటి స్థలంలో పాటు షెడ్డు నిర్మించాలని, ఇంటి స్థలం ఉన్నవారికి 6 లక్షల రూపాయలు ఇల్లు నిర్మాణానికి అందించాలని, అద్దె ఇళ్లలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలని, తదితర చేనేత డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల చేనేత అధ్యక్షుడు. ఎస్ బాబు, వ్యవసాయ సంఘ జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి హనుమయ్య. చేనేత మండల నాయకుడు. బెస్త కిష్టప్ప. భవన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రవి. వి నాగభూషణ. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా వెంకటేశులు. మాజీ వార్డ్ నెంబర్ వెంకటేశులు ,చేనేత కార్మికుడు ఈడిగ లక్ష్మీనారాయణ. గీత కార్మికులు ఈ రామకృష్ణప్ప, చేనేత మండల నాయకులు కుమ్మరి కిష్టప్ప. సంజీవప్ప చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## 52 వార్డుల పునర్విభజన జాబితా విడుదల

### 7 రోజులు అభ్యంతరాల స్వీకరణ

హిందూపురం మే 18 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 38 వార్డుల సంఖ్యను 52 కు పెంచుతూ కొత్తగా రూపొందించిన 13 పేజీల జాబితాను మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సోమవారం విడుదల చేశారు. కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, అంధ్రప్రదేశ్ సర్క్యులర్ నెం. 13032/2/2026/హెచ్ 12, తేది: 25042026 ప్రకారం, హిందూపురం పురపాలక సంఘం పరిధిలో, తేది 01012026 నాటికి ఉన్న ఓటర్ల సంఖ్య మరియు 2011 జనాభా గణాంకాల ఆధారంగా, ప్రస్తుతం వున్న 38 వార్డులను 52 వార్డులుగా విభజించవలసినదిగా ఆదేశాలు వచ్చిన క్రమంలో 52 వార్డులకు సంబంధించిన సరిహద్దుల వివరాలు ప్రచురించారు. సోమవారం నుంచి ఈ నెల 24 వరకు ప్రజల పరిశీలనార్థం హిందూపురం మునిసిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం (హిందూపురం), హిందూపురం పురపాలక సంఘ పరిధిలోని అన్ని 43 వార్డ్ సచివాలయాలలో కూడా ప్రచురించారు. డీలిమిటేషన్ పై అభ్యంతరాలు ఉంటే హిందూపురం పురపాలక సంఘ కార్యాలయంలో లిఖితపూర్వకంగా తెల్పాలని కమిషనర్ కోరారు.

## ఎన్ హనుమాపురంలో బడి పిలుస్తుంది కార్యక్రమం



ర్యాలీలో పాల్గొన్న మాజీ సర్పంచ్ జయరాం చౌదరి

కనేకల్ మే 17 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశా లలోనే మీ పిల్లలను చేర్పించాలని ఎన్ హనుమాపురం తాజా మాజీ సర్పంచ్ జయరాం చౌదరి ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో భాగంగా బడి పిలుస్తోంది అనే కార్యక్రమము ఎంపీయుపి పాఠశాల ఎన్ హనుమాపురం ప్రధానోపాధ్యాయులు ఏం విశ్వనాథ్ మరియు ఉపాధ్యాయ బృందం కాల్వపల్లి మల్లయ్య సునంద మేరీ లత నాగలక్ష్మి పాల్గొని గ్రామం నందు విద్యార్థుల సహాయంతో ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తున్నదని ఉచిత దుస్తులు పుస్తకాలు మంచి పౌష్టికాహారం ఏర్పాటు చేస్తున్నదని నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలియజేస్తూ ప్రైవేటు పాఠశాలకు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి గ్రామంలోని పాఠశాలలను బలోపేతం చేసుకోవాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. దాదాపు 12 మంది విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవడం జరిగింది పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయుల కృషిని చూసి తాజా మాజీ సర్పంచ్ జయరాం చౌదరి అభినందనలు తెలియజేశారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్



పేకాటరాయుళ్ళ అరెస్టును మీడియాకు చూపుతున్న పోలీసులు

కంబదూరు, మే 18 ప్రభాత వార్త

కంబదూరు మండలం జెల్లిపల్లి గ్రామ శివారులోని వంక సమీపంలో పేకాట ఆడుతున్న 10 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై లోకేష్ సోమవారం వెల్లడించారు.పక్కా సమాచారం మేరకు పోలీసులు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారివద్దనుంచి రూ. 25,200నగదును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.అరెస్ట్ చేసిన వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

## యోగా సాధనతో ఆరోగ్యవంతమైన జీవనం

డి.హిరెహాళ్ మే 18 ప్రభాతవార్త



ఆయుష్ అవగాహన కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్

యోగా సాధన చేస్తూ చిరుధాన్యాల ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన జీవనం సాగించడం సాధ్యపడుతుందని యునాని వైద్యాధికారిణి సయ్యద సాజిదున్నిసా అవగాహన కల్పిస్తూ పిలుపునిచ్చారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగ యునాని వైద్యాధికారిణి యునాని వైద్య శిబిరం ఏర్పాటుచేసి రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులకు ఆయుష్ వైద్య విధానాలు వివరిస్తూ వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి తాసిల్దార్ సాకే శ్రీనివాసులు తోపాటు పి జే ఆర్ ఎస్ కార్యక్రమం కు వినితులు సమర్పించేందుకు వచ్చిన రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులతో కలిసి యునాని వైద్య శిబిరం అవగాహన కార్యక్రమంలో పాల్గొని వైద్యాధికారిణి అందించే ఆరోగ్య సూత్రాలను తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుమేహ వ్యాధి ఎలా సంభవిస్తుంది నియంత్రణకు చేపట్టాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను యునాని వైద్యాధికారిణిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యునాని వైద్యాధికారిని మధుమేహ నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహార పదార్థాలు, పండ్లు, కాయగూరలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ పలువురిని పరీక్షించి వ్యాధిగ్రస్తులకు అవసరమైన యునాని మందులు పంపిణీ చేస్తూ వాటి ఉపయోగాలను, ఆయుష్ వైద్య విధానాలను ఆమె అవగాహన కల్పించారు.

## పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి

### -వైసిపి ఆందోళన

రాయదుర్గం మే 18 ప్రభాతవార్త

పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని వైసిపి నాయకులు డిమాండ్‌చేశారు ఈమేరకు సోమవారం రాయదుర్గంపట్టణంలో రాష్ట్ర జాయింట్‌సెక్రెటరీ మెట్టువిశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో పెట్రోల్‌డీజిల్ తగ్గించాలని ఆందోళన కార్యక్రమంలో వహించారు పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని ఎన్నికలసమయంలో హామీఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్య ప్రజలపై భారం మోపుతున్న కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు.పెట్రోల్, డీజిల్‌ధరల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలిపిన కూటమి ప్రభుత్వం వెంటనే ధరల మంటను తగ్గించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో రాయదుర్గం మండలాలకన్వీనర్లు, టౌన్ కన్వీనర్, రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, రాయదుర్గం టౌన్ కమిటీ సభ్యులు, అనుబంధ విభాగ అధ్యక్షులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు,సోషల్ మీడియా నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తన నిమిత్తం బైండోవర్

అగళి, మే 18 ప్రభాతవార్త



తహశీల్దారు వద్ద బైండోవర్ చేస్తున్న ఎస్ఐ

అగిలి మండలం హల్లికిర గ్రామానికి చెందిన మంజునాథ్, శశి కుమార్ అలాగే మధుడి గ్రామానికి చెందిన బోయ కరియన్న, అగలి మండలం ఆర్జిపల్లి గ్రామానికి చెందిన సుభాన్ అను వారిని సత్ప్రవర్తన నిమిత్తం రాబోయే ఎలక్షన్స్ లో ఎలాంటి గొడవలు చేయకూడదని ఆగలి మండల పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి.రంగడు యాదవ్ పాత కేసులోని పై నలుగురికి కౌన్సిలింగ్ ఇచ్చి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (తహసిల్దార్) ముందు హాజరు పరచడమైనది. తహసిల్దార్ వీరికి సంవత్సరంలోపు ఎలాంటి క్రిమినల్ కేసుల్లో ఇన్వాల్వ్ కాకూడదని ఒక్కొక్కరికి ఐదు లక్షలు షూరిటీ తీసుకొని వదలడమైనది. అలాగే ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా ఉపేక్షించేది లేదని మట్కా క్రికెట్ బెట్టింగ్ పేకాట, గంజాయి వంటి వాటిపై నిఘా పెట్టామని ఎస్ఐ తెలిపినారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి...!

### కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీపీఐ నాయకులు...!



ధర్మవరం, మే18,ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఉన్నఫలంగా పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా ధర్మవరంలోని సబ్ జైల్ పెట్రోల్ బంక్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వాణిజ్య గ్యాస్, సిఎన్‌జి గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 5రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియముగిసిన వెంటనే నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు పెట్రో ధరల భారం కానుకగా ఇచ్చిందని. ప్రతిసారీ ఎన్నికలకు ముందు ఒకమాట, ఎన్నికలు ముగియగానే మరో మాట చెప్పడం మోడీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని. నేటి ఉదయం నుండి పెట్రోల్, డీజిల్, సిఎన్‌జిగ్యాస్ ధరలను విపరీతంగాపెంచేస్తూ, తక్షణమే అమలయ్యేలా ప్రకటన చేయడం చాలా దారుణం అన్నారు. ఏపీలో పెట్రోల్‌పై రూ.3.29లు, డీజిల్‌పై రూ.3.14లు, సిఎన్‌జి గ్యాస్ కిలో ధరపై రూ.2 లు పెరిగాయి. ఇటీవలే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను రూ.993 లు పెంచి, ప్రజలపై గుదిబండ మోపిందని. ఆయా ధరల భారం ప్రత్యక్షంగా ఒకపక్క, పరోక్షంగా మరోపక్క ప్రజలపై పడుతుందని,ప్రయాణ ఖర్చులు మరింత భారమవుతాయన్నారు. ప్రజల ఆదాయం పెరగకుండా, ఖర్చు విపరీతమై అప్పుల బాధలు వెన్నాడుతాయన్నారు.తక్షణమే పెంచిన పెట్రోల్, డీజిల్, సిఎన్‌జి గ్యాస్ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, వెంకటస్వామి,వెంకటనారాయణ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు,యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, మీటర్ రీడర్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్,పట్టణ నాయకులు, చెన్న బుజంగం, ఈశ్వరయ్య,శ్రీనివాసులు, మల్లికార్జున, రామకృష్ణ, సురేంద్ర,జనార్ధన్,మసూద్, మహిళా సమక్య లీడర్స్ లలితమ్మ,శాంతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు తగ్గించాలని , సిపిఐ నాయకులు



నిరసన తెలియజేస్తున్న సిపిఐ నాయకులు

సోమందేపల్లి మే 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సిపిఐ నాయకులు పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ రేట్లు పెంపు పై నిరసనగా ఆటో లాగుతూ ప్రదర్శన, తెలియజేశారు సోమవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో సిపిఐ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు తగ్గించాలని సిపిఐ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్ డీజిల్ గ్యాస్ రేట్లు పెంచుతూ సామాన్య ప్రజలపై బారాల మోపుతూ కార్పొరేట్ కంపెనీలైన అదాని అంబానీ లకు లాభం చేకూర్చే విధంగా సామాన్యులపై నిత్యవసర ధరలు పెంచుతూ దేశ ప్రజల నడ్డి విరుస్తూ పెట్రోల్పై లీటరు మూడు రూపాయల 30 పైసలు డీజిల్ పై మూడు రూపాయల 14 పైసలు రేట్లు పెంచుతూ ప్రజలపై అధిక బారాల మోపుతూ పెంచిన ధరల వల్ల నిత్య అవసరాల వస్తువులు ధరలు పెరుగుదల రైతాంగంపై పండించిన పంటలు రవాణాపై అధిక భారం పడుతుంది ఎన్నికల ముందర పెట్రోల్ పై ఒక పైసా కూడా పెంచబోమని ప్రజలకు వాగ్దానం చేసినారు ఎన్నికల ముందర ప్రజలకు అబద్ధాల హామీలిచ్చి ఓట్లు వేయించుకోవడం ఎన్నికలు అయిపోగానే ధరలు పెంచి ప్రజలకు మోసం చేస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెట్రోల్ లీటర్ మీద కేంద్ర ప్రభుత్వం 21 రూపాయలు టాక్స్ రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలు టాక్స్ వసూలు చేస్తున్నాయి ట్యాక్స్ లు తగ్గించుకోకుండా ప్రజలపై ధరలు పెంచుతూ తీవ్ర ఇబ్బంది గురి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి ,సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్ ,సహాయ కార్యదర్శిలు ఎస్ చాంద్ బాషా, అంజనమ్మ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు శిలా నారాయణస్వామి, పార్టీ సభ్యులు గంగరాజు, ఆంజనేయులు ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 'బడి పిలుస్తోంది' కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అడ్మిషన్లు

### -పాల్గొన్న ఎంపీడీవో, ఎంఈవోలు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు

ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త



పట్టణంలోని పాతపేటలో జరిగిన బడి పిలుస్తోంది కార్యక్రమం దృశ్యం

పట్టణంలోని 9వ వార్డు పాతపేటలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడి పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ సెంట్రల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయుల తోపాటు ఎంపీడీవో బి.వి. రవికుమార్, ఎంఈవోలు హెచ్. ఈశ్వరప్ప, బి.రమాదేవి తదితరులు పాల్గొని విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం తదితరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అర్హత కల్గిన ఉపాధ్యాయులచే విద్యాబోధన, విద్యా సామాగ్రితో కూడిన ఉచిత కిట్లు, అధునాతన సౌకర్యాలు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న ముగ్గురు విద్యార్థులను 3, 4 తరగతుల్లోనూ, మరో ముగ్గురు విద్యార్థులను 1వ తరగతిలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో చేర్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బండారు నారాయణస్వామి, ఉపాధ్యాయులు హరిక్రిష్ణ, శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలవద్ద చెత్తా చెదారం తొలగింపు, మురుగునీటి కాలువలు శుభ్రం

### -మురుగునీటి కాలువల్లో కవర్లు, చెత్త వేయరాదని ప్రజలకు అవగాహన

ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త



పాఠశాలవద్ద చెత్తా చెదారాన్ని తొలగించి సున్నం చల్లుతున్న దృశ్యం

**వార్త ప్రభావం**

పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలవద్ద పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని మేజర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, హరిత రాయబారులు సోమవారం తొలగించి నిండిపోయిన మురుగునీటి కాలువలను శుభ్రం చేశారు. 'వార్త'లో సోమవారం 'పాఠశాల పరిసరాల్లో తాండవిస్తున్న అపరిశుభ్రత' అన్న శీర్షికన అక్కడి పరిస్థితులను వివరిస్తూ ప్రత్యేక కథనం వెలువడటంతో మేజర్ గ్రామ పంచాయతీ అధికారులు స్పందించారు. పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ పర్యవేక్షణలో ఉదయం పారిశుద్ధ్య కార్మికులు, హరిత రాయబారులు పారిశుధ్యాన్ని మెరుగుపర్చి పొడి సున్నం చల్లారు. చెత్తను తడి, పొడి చెత్తగా వేరుచేసి ఇళ్లవద్దకు వచ్చే హరిత రాయబారులకు అందించాలని కోరారు. మురుగునీటి కాలువల్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్తను వేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్, పంచాయతీ పారిశుద్ధ్య మేస్త్రీ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరిలో రిసర్వేపై అవగాహన



రి సర్వే పై అవగాహన ర్యాలీ నిర్వహించిన దృశ్యం

రొళ్ల మే 18(ప్రభాత వార్త):

మండలంలోని రత్నగిరి గ్రామాల్లో సోమవారం రెవెన్యూ అధికారులు రీ సర్వేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక గ్రామ సచివాలయం నుంచి బస్టాండ్ కూడలి అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో రైతులతో తహసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్నటువంటి భూమీనంతటిని సర్వే చేసి రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజల్లో రీ సర్వేపై ఉన్న అపోహలను తొలగించడానికి ఈ అవగాహన గ్రామసభ నిర్వహించమన్నారు. రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి రీ సర్వే చేపట్టిన ప్పుడు రైతులు రుజువు పత్రాలను చూపించి రికార్డుల్లో పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. గతంలో ఏమైనా తప్పొప్పులున్నా వాటిని సరి చేసుకోవచ్చున్నారు.గ్రామాల్లో చేపడుతున్న భూముల రీ సర్వేని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.కార్యక్రమంలో ఆర్ఐ గిరియప్ప, విఆర్ఓ లక్ష్మీ నరసప్ప రైతులు పాల్గొన్నారు.

## జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు - జన్మించిన ఏ శిశువు మరణించకూడదు"

### మాతృ, శిశు మరణాల నివారణకు సమిష్టి కృషి అవసరం

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము మే 18 ప్రభాతవార్త:



మాత శిశు మరణాల పై సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయి మాతృ, శిశు మరణాల సమీక్ష సమావేశం నిర్వహించారు. 2026 ఏప్రిల్ నెలలో జిల్లాలో సంభవించిన 4 మాతృ మరణాలు, 12 శిశు మరణాలపై సమావేశంలో సవివరంగా సమీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సంబంధిత వైద్యాధికారులు గర్భం దాల్చిన దశ నుంచి ప్రసవం అనంతరం వరకు తల్లుల ఆరోగ్య పరిస్థితులు, మరణాలకు దారితీసిన కారణాలను క్షుణ్ణంగా వివరించారు. తగిన సమయంలో అవసరమైన వైద్య సేవలు, పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లయితే మాతృ మరణాలను నివారించే అవకాశం ఉండేదని కమిటీ అభిప్రాయపడింది.ముమ్ముందు జిల్లాలో ఒక్క మాతృ మరణం కూడా సంభవించకుండా వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గర్భిణికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందించాలన్నారు.అదేవిధంగా 12 శిశు మరణాలపై కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ గర్భిణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన ప్రతిసారి ఆరోగ్య విద్య తప్పనిసరిగా అందించాలని సూచించారు. ప్రసవానంతరం తల్లి బిడ్డకు పాలిచ్చేవిధానం, పౌష్టికాహారం ప్రాముఖ్యత, ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాల వినియోగం గురించి అవగాహన కల్పించాలని తెలిపారు.ఆరోగ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గృహ సందర్శనలు నిర్వహిస్తూ గర్భిణుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మధుసూదన్, డీఐఓ డాక్టర్ నాగేంద్ర నాయక్, ధర్మవరం ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాగ్యలక్ష్మి, పుట్టపర్తి ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్ కుమార్, డీపీఎచ్ఎన్‌వో శ్రీమతి వీరమ్మ, కదిరి ప్రాంతీయ వైద్యశాల ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ప్రత్యూష, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి, రేడియాలజిస్ట్ డాక్టర్ రేష్మ, కొత్తచెరువు సామాజిక ఆరోగ్య కేంద్రం అనస్థటిస్ట్ డాక్టర్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ"జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు – జన్మించిన ఏ శిశువు మరణించకూడదు" అనే నినాదాన్ని ప్రతి ఆరోగ్య సిబ్బంది ఆచరణలో పెట్టి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు.

## డీ లిమిటేషన్ వార్డులపై అనుమానాలను ఏడు రోజుల లోపల ఫిర్యాదు చేయండి

రాయదుర్గం మే 18 ప్రభాతవార్త

రాయదుర్గం మున్సిపాలిటీ 2011 జనాభా ప్రాతిపదికన జనవరి 26 నుండి 32 వార్డులను 40 వార్డులకు ఏర్పాటు చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసి ఉన్నదని ఈ ఉత్తర్వులను కాపీని మున్సిపల్ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం పట్టణంలోని వార్డు సచివాలయం తెలియజేయడమైనదని కావున వార్డులవిభజనకు సంబంధించిన అనుమానాలు ఎవరికైనా ఉంటే ఎవడు రోజు లోపల ఫిర్యాదు చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# రైల్వే భద్రతా చర్యలపై సమీక్ష

### దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్త



భద్రత పై సమీక్ష నిర్వహించిన జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**గుంతకల్ రైల్వే మే 18 ప్రభాత వార్త**

గుంతకల్ రైల్వేడివిజనల్ వేసవి కాలం దృష్ట్యా భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్త వవేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పాటించాల్సిన అగ్నిమాపక భద్రతా చర్యలపై సమీక్ష నిర్వహించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, ప్రధాన విభాగాధిపతులతో పాటు పాల్గొన్నారు. విజయవాడ, గుంతకల్లు , గుంటూరు, సికింద్రాబాద్ , హైదరాబాద్ మరియు నాందేడ్ డివిజన్‌లలోని మొత్తం ఆరు డివిజన్‌ల డివిజనల్ రైల్వే మేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై తీసుకుంటున్న జాగ్రత్తలను సమీక్షించారు. జనరల్ మేనేజర్ మాట్లాడుతూ అగ్నిమాపక భద్రతా చర్యలపై దృష్టి సారించాలని, అలాగే సిబ్బందికి క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అగ్ని ప్రమాదాలను నివారించేందుకు సంబంధించిన అన్ని జాగ్రత్తలను సిబ్బంది కచ్చితంగా పాటించేలా అధికారులు పునరుద్ఘాటించాల్సిందిగా ఆయన సూచించారు. అగ్ని మరియు పొగను గుర్తించే వ్యవస్థ (ఫైర్ అండ్ స్మోక్ డిటెక్షన్ సిస్టమ్) ,దాని నిర్వహణ విషయంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని ఆయన సూచించారు. జనరల్ మేనేజర్ రోలింగ్ స్టాక్ భద్రతపై నొక్కి చెబుతూ భారీ మొత్తంలో లోడింగ్‌చేసే సందర్భంలో కఠినమైన మార్గదర్శకాలను పాటించాలని అసమాన లోడింగ్‌ను నివారించాలని అధికారులను ఆదేశించారు. అన్ని పాయింట్లు మరియు క్రాసింగ్‌లపై దృష్టి సారించాలని కూడా ఆయన సూచించారు. జనరల్ మేనేజర్ ట్రాక్ భద్రతపై చర్చిస్తూ, కేబుల్ డామేజ్ లు, అనధికార ప్రవేశ సంఘటనలు, బారికేడింగ్‌కు సంబంధించిన పనులు మరియు జోన్‌లోని కేబులింగ్ పనులను సమీక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న యార్డ్ పునర్నిర్మాణం; సిగ్నల్ అప్‌గ్రేడేషన్ పనులు మరియు వంతెనలపై కాలి నడక మార్గాలు మొదలైన మౌలిక సదుపాయాల పనులను ఆయన సమీక్షించారు, నిర్దేశించిన లక్ష్యం ప్రకారం అట్టి పనులను పూర్తి చేయడానికి వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.

# పన్నెండవ పిఆర్సీ కమీషన్‌ను నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

### స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు

**పెనుకొండ మే 18 ప్రభాతవార్త**



ఎస్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు

ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి పన్నెండవ పిఆర్సీ కమీషన్‌ను నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాడిశెట్టి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని సోమవారం ఓ ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.పద కొండవ పిఆర్సీ కాల పరిమితి 2023 జూన్ నాటికి ముగిసిందని 1జులై 2023 నుండి పన్నెండవ పిఆర్సీ అమలు కావాల్సి వుండగా మూడు సంవత్సరాల వుతున్నా నేటికీ కనీసం పిఆర్సీ కమీషన్‌ను నియమించి పోవడం శోచనీయం అన్నారు.ఇప్పటికే నాలుగు డిఏ లు పెండింగ్ లో వున్నాయని నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నా కరువు భత్యం సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల కు సంబంధించి సరెండర్ లీవ్ బిల్లులు మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో వున్నాయని వాటిని కూడా వెంటనే చెల్లించాలన్నారు.

# నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



**గుడిబండ మే 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని శంకరగల్లు ,రాళ్లపల్లి గ్రామాలలో ఎస్ఐ రమేష్ బాబు ప్రజలకు నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలకు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, సైబర్ మోసాలు, మహిళలపై జరుగుతున్న దాడులు వంటి అంశాలపై అవగాహనకల్పించారు. మహిళలపట్ల నేరాలకుపాల్పడిన వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని, అలాంటికేసుల్లో శిక్షలు తీవ్రంగా ఉంటాయని వివరించారు. మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ఏదైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పండిట్ రవి-శంకర్‌ను కలిసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు



పండిట్ రవిశంకర్‌ను కలిసిన దృశ్యం

**అనంతపురం రూరల్, మే 18, ప్రభాతవార్త**



యోగా గురువు మహేష్‌బాబును అభినందిస్తున్న పండిట్ రవిశంకర్

అనంతపురం దిఆర్ట్‌ఆఫ్ లివింగ్ స్టేట్ టీచర్స్ కోఆర్డినేటర్ కర్నూల్ మమత ఆధ్వర్యంలో సుదర్శన క్రియ పాల్గొన్న వారు ద ఆఫ్ లివింగ్ బెంగళూరు ఆశ్రమం వెళ్లి గురుదేవ్ రవి శంకర్‌జిని కలవటం జరిగింది. ఈ కార్యక్రమానికి యోగా గురువు ఎం.బి.మహేష్ బాబు, ఎస్ కన్వె న్షన్ హాల్ శాంతి, నార్పల శివ, ధర్మవరం ప్రసాద్ వారి మిత్రబృందం గురుదేవుని ఆశీర్వాదం తీసుకోవడం జరిగినది.

# నాణ్యతగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ - విభిన్న ప్రతిభావంతుడికి ట్రై సైకిల్ మంజూరు

**పుట్టపర్తి(కలెక్టరేట్), మే 18, ప్రభాతవార్త**



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



విభిన్న ప్రతిభావంతుని కి ట్రై సైకిల్ అందిస్తున్న జిల్లా కలెక్టర్, ఏడి

విజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ డిఆర్వో కొండయ్య , ప్రజల నుండి 365 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారించి, నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీటపెనింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. కాగా, పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమానికి ఒక విభిన్న ప్రతిభావంతుడు తన సమస్యను విన్నవించుకోవడానికి వచ్చారు. అతని పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వెంటనే ట్రై సైకిల్‌ను మంజూరు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సదరు విభిన్న ప్రతిభావంతునికి ట్రై సైకిల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా మేనేజర్ (ఏడీ) అర్చన, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గ్రీవెన్స్‌కు వచ్చిన వారికి ఉచిత భోజనం

**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము, మే 18 ప్రభాతవార్త:**



గ్రీవెన్స్ కు వచ్చిన వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేసిన దృశ్యం

జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి హాజరయ్యే రైతులు, ప్రజలకు గ్రీన్ భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత భోజన సదుపాయం కల్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మందికి పైగా భోజనం అందించారు.ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ.. ఈ సేవాకార్యక్రమం 7వవారానికి చేరుకుందని తెలిపారు.భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశీస్సులతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో, మంత్రి నారా లోకేష్ ఆదర్శంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని చెప్పారు.

# ఆన్‌లైన్ మెడికల్ విక్రయాలను ఆపాలి

### 20 వ తేదీ మెడికల్ షాపులు బంద్

**సోమందేపల్లి, మే 18 ప్రభాతవార్త**



తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న మెడికల్ యాజమాన్యులు

ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న మెడికల్ విక్రయాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక మండలంలోని అన్ని మెడికల్ షాపులు మే 20వ తేదీన స్వచ్ఛందంగా బంద్ నిర్వహించనున్నట్లు మెడికల్ , డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ బంద్ కార్యక్రమానికి మండల రెవెన్యూ అధికారి (లీళివీ) పోలీస్ శాఖ నుంచి అనుమతి పొందినట్లు సంఘ ప్రతినిధులు వెల్లడించారు. ఆన్‌లైన్ మెడిసిన్ విక్రయాల వల్ల స్థానిక మెడికల్ షాపుల వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, అలాగే నిబంధనలకు విరుద్ధంగా మందుల సరఫరా జరుగుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆన్‌లైన్ మెడికల్ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బంద్ రోజున అత్యవసర సేవలు మినహా అన్ని మెడికల్ షాపులు మూసివేయబడనున్నట్లు తెలిపారు..

# లత్తవరం గ్రామంలో నూతన బోరు ఏర్పాటు

### -నీటి ఎద్దడి నివారణకేనన్న మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప

**ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త**



నూతన బోరు వద్ద మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప తదితరులు

మండల పరిధిలోని లత్తవరం గ్రామంలోని హెల్త్ సబ్ సెంటర్‌వద్ద నూతనంగా బోరు ఏర్పాటైంది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప మాట్లాడుతూ వేసవి కావడంతో గ్రామంలో నీటి ఎద్దడిని నివారించడానికిగాను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు నూతన బోరును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్‌కుమార్, పంచాయతీ పరిపాలన అధికారి, ప్రత్యేక అధికారి, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బైక్ అదుపుతప్పి ముగ్గురికి గాయాలు

**వజ్రకరూరు మే 18 ప్రభాతవార్త**

బైకు అదుపుతప్పి కిందపడి ముగ్గురు గాయలైన ఘటన సోమవారం మండల పరిధిలోని బోడి సానిపల్లి పరిసర ప్రాంతంలో చోటుచేసుకుంది. క్షతగాత్రులు తెలిపిన వివరాల ప్రకారం... ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్ కాలనీకి చెందిన లక్కన్న, భార్య భీమలింగమ్మ,కుమారుడు శ్రీరాములు, మనవడుతోకలిసి కల్లూరుకు వెళ్లారు. ద్విచక్ర వాహనంపై పామిడి మండలం కల్లూరు లో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తుండగా బోడిసానిపల్లి పరిసర ప్రాంతంలో బైక్ అదుపుతప్పి కింద పడ్డారు. లక్కన్న, భీమలింగమ్మకు తీవ్ర గాయాలుగా శ్రీరాములుకు స్వల్ప గాయాలయ్యాయి. 108 వాహనంలో ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు మెరుగైన చికిత్స అనంతపురంకు తరలించారు.

# ప్రతి ఫిర్యాదుకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**పుట్టపర్తి, మే 18, ప్రభాతవార్త**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అందే ప్రతి ఫిర్యాదుకు చట్ట పరిధిలో పరిశీలించి న్యాయం చేస్తామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలియజేశారు. సోమవారం పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ ప్రజల నుంచి 85 వినతిపత్రాలను స్వీకరించారు. అందిన వినతులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి తగిన నిష్పక్షపాతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన వికలాంగులను గమనించిన జిల్లా ఎస్పీ స్వయంగా వారి వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావచ్చని, అందిన ప్రతి వినతిపై న్యాయపరంగా స్పందిస్తూ బాధితులకు అండగా నిలుస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత, సీఐలు బొజ్జప్ప, లక్ష్మీకాంత్ రెడ్డి , లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మాల్యం వంతెనకు మోక్షం ఎప్పుడో

**కనేకల్ మే 17 ప్రభాతవార్త**



కులడానికి సిద్ధంగా ఉన్న వంతెన

కనేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామంలోని తుంగభద్ర హెచ్.ఎల్.సి కెనాల్ మీదుగా ఉన్న బ్రిడ్జికి నేడు రేపు అన్నట్టుగా ఉంది, ఈ బ్రిడ్జి పైన రాయదుర్గం నుండి ఉరవకొండ నుండి అనేక పట్టణాలకు గ్రామాలకు రాను పోను ఈ వంతెన మీద గానే వెళ్లాలి, ఈ వంతెనకు ఎన్నోసార్లు రంధ్రాలు పడిన దానిని సరి చేస్తూ దాని మీద మట్టి వేస్తూ కప్పివేస్తున్నారు, ఆర్అండ్‌బి రోడ్డువారు, ఇప్పుడుకూడా వంతెన మీద చాలా మట్టి వేసి కప్పివేశారు, వాన కాలం వచ్చిందంటే ఈ వంతెన పైన చాలా అవస్థలుగా పడాల్సి వస్తుందని చెబుతున్నారు ప్రజలు, అలాగే పొరపాటున బ్రిడ్జి బొక్కలు పడి జరగరానిది జరిగితే ఎక్కడి వాహనాల బండ్లన్నీ అక్కడే బంద్ అవుతాయి, అనేక రాకపోకలకు ఇబ్బందులు గురి అవుతాయి, ఇదివరకే ఈ వంతెన గురించి అనేక సార్లు పత్రికల్లో ప్రచురించారు, కానీ ఎటువంటి స్పందన రాలేదు, ఎవరు పట్టించుకోలేదు దయచేసి ఇకనైనా కూటమి ప్రభుత్వం నాయకులైన లేదా అధికారులు ఐనా బ్రిడ్జి వంతెన పై శ్రద్ధ చూపి మరమ్మత్తులు చేయవలసినదిగా మాల్యం,సొల్లాపురం ప్రజలు ఇంకా ఇతర ప్రజలు కూడా కోరుతున్నారు, ఈ మాల్యం వంతెన కట్టి కొన్ని సంవత్సరాలు అవుతున్నది ఈ వంతెన కూలిపోక ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పల్లె వాసులు కోరుతున్నారు.

# ఇంధన ధరల పెంపుకు నిరసనగా సిపిఐ ధర్నా



సిపిఐ కార్యకర్తలు ధర్నా చేస్తున్న దృశ్యం

**గుత్తి, మే 18 ప్రభాతవార్త**

సామాన్య ప్రజానీకం నడ్డి విరిచే రీతిన కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని నిరసిస్తూ సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్పి పెట్రోల్ బంక్ వద్ద ధర్నా నిర్వహించారు. మోకాళ్ళపై ఉండి నిరసన వ్యక్తం చేశారు. ఇంధనం ధరల పెంపు వల్ల పరోక్షంగా నిత్యావసరవస్తువుల ధరలు పెరుగుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామదాసు, పట్టణ కార్యదర్శి రాజు, రమేష్, వెంకటరాముడు, మహమ్మద్, నజీర్, మల్లికార్జున, రమణ, దేవేంద్ర, ఆర్‌బి రామాంజి, నాగార్జున, డేనియల్, షఫీ, రామకృష్ణ, శివకుమార్, మల్లికార్జున, వెంకటేష్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సొంత భూమి సాగు చేసుకొంటున్న దివ్యాంగులకు పట్టాలు ఇవ్వాలి

### -సమాఖ్య భవనంకు రెవెన్యూ భూమి 6 సెంట్లు కేటాయించండి
### -మండల తహశీల్దార్ కార్యాలయం ముందు దివ్యాంగుల ధర్నా

**ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త**



తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దివ్యాంగులు



తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

దివ్యాంగులు సాగు చేసుకొంటున్న సొంత భూములకు పట్టాలు మంజూరు చేయాలని కరిబసవేశ్వర విభిన్న ప్రతిభావంతుల మండల సమాఖ్య డిమాండ్ చేసింది. పట్టాలు ఇవ్వాలని, రాములమ్మ గుడివద్దగల రెవెన్యూ స్థలం 6 సెంట్లను దివ్యాంగుల మండల సమాఖ్య భవనం నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ దివ్యాంగులు సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివ్యాంగులు అనేకమంది సొంత భూమిని సంవత్సరాలుగా సాగు చేసుకొంటుండగా ఆన్‌లైన్‌లో 1బి అడంగల్ రావడంలేదని దీంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. మండలంలో 800 దివ్యాంగుల కుటుంబాలు ఉన్నాయని సమాఖ్య వారి సంక్షేమం కోసం పనిచేస్తోందని అయితే సమాఖ్య సమావేశాలు నిర్వహించి కలిసి కూర్చొని చర్చించుకోవడానికి స్థలంలేక చెట్ల కింద కూర్చోవాల్సి వస్తోందన్నారు. సమాఖ్యకు భవన నిర్మాణం కోసం 6 సెంట్లు స్థలం కేటాయించాలని కోరారు. ధర్నా అనంతరం తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కరిబసవేశ్వర విభిన్న ప్రతిభావంతుల మండల సమాఖ్య నాయకులు ఎం.రాము, బి.అంజినప్ప, సీపీఐ నాయకులు ఎం.బి.చెన్నరాయుడు, బసవరాజు, సమాఖ్య నాయకులు చంద్రమౌళీనాయక్, ఆనంద్‌కుమార్, రవన్న, శివప్ప, ఫకృద్దీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి నూతన రథం, అభివృద్ధికి నిధులు విడుదల చేయండి

### -ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఆలయ ఛైర్మెన్ రేగటి నాగరాజు వినతి

**ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త**



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళం లక్ష్మీనరసింహస్వామి వారి నూతన రథం తయారీ, రాజగోపురాల అభివృద్ధి, ఇతరత్రా పనుల నిర్వహణ కుగాను సీజీఎఫ్ కింద నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు విన్నవించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మంత్రిను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మెన్ రేగటి నాగరాజు మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ఆలయం 14వ శతాబ్దం శాలివాహన యుగంలో సదాశివరాయలు నిర్మించారన్నారు. కాలక్రమేనా స్వామివారి రథం, రాజగోపురాలు శిథిలావస్థకు చేరుకున్నాయని కొత్త రథం తయారీ, ధ్వజస్తంభం ఏర్పాటు, రాజగోపురాల పునః నిర్మాణం, భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్లు, వసతి గదుల పునఃనిర్మాణం, సుందరీకరణ పనులకు భక్తులు 1.15 కోట్లు విరాళంగా అందించి ఉన్నారన్నారు. లక్ష్మి నరసింహస్వామికు దర్శించుకోవడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక ప్రాంతాల్లో పెద్దఎత్తున భక్తులు ఉన్నారన్నారు. ఆయా పనులు ఆలయం లోపల, చుట్టుప్రక్కల మరమ్మతులు, పునఃస్థాపనల కోసం 14 కోట్ల రూపాయలు అవసరమవుతాయని మంత్రికు వివరించారు. చారిత్రాత్మక ప్రచీన ఆలయం అభివృద్ధి సీజీఎఫ్ నిధులు 13 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్, టీడీపీ నాయకులు మోపిడి గోవిందు తదితరులు ఉన్నారు.

# పెట్రోలు,డీజిల్ రేట్లు పెంచడం దారుణం...!

### చంద్రబాబు మ్యానిఫెస్టోలో ఈ అంశం ఏమైనట్టు...!
### కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైసిపి నాయకులు...!

**ధర్మవరం,మే18,ప్రభాతవార్త**



ర్యాలీగా వస్తున్న వైసిపి నాయకులు,కార్యకర్తలు.

రాష్ట్రంలో పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను వెంటనే తగ్గించి ప్రజలపై పడుతున్న అదనపు భారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ. ధర్మవరంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు వైసీపీ పార్టీ శ్రేణులు,నాయకులు.చంద్రబాబు తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్ రేట్లు ఉన్నపలంగా పెంచి పేద ప్రజలపై అధికభారం పడేవిధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టడం చాలా దారుణమన్నారు వైసీపీ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వ చర్యతో పేద,మధ్యతరగతి ప్రజలపై అధికభారం పడడమే కాకుండా ప్రత్యక్షంగాను,పరోక్షంగానూ వాహన రవాణా, నిత్యవసర సరుకుల ధరలు వంటి తదితర విషయాల్లో కూడా పేద ప్రజలపై మరింత భారం పడనుందని వైసీపీ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజల తరఫున వైసీపీ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపట్టిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ రేట్లను తగ్గించి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. గతంలో బాదుడే బాదుడు అనే కార్యక్రమం నిర్వహించి వైసిపి పార్టీపై లేనిపోని ఆరోపణలు చేసిన నారా లోకేష్,చంద్రబాబు ఇప్పుడు చేసింది ఏంటని వైసిపి నాయకులు ప్రశ్నించారు. అధికారం చేపట్టిన వెంటనే పెట్రోల్ డీజిల్ రేట్లు పెరగకుండా తాను చూసుకుంటానని హామీఇచ్చిన నారాలోకేష్ ఇప్పుడు ఏం చేస్తున్నాడని వారుప్రశ్నించారు. ప్రధానంగా రవాణావ్యవస్థపై మరింతభారం పడే అవకాశం ఉన్నందున ప్రజలు కూటమిప్రభుత్వ పనితీరును గమనించి పోరాటాలు ప్రారంభించాలని వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు మాసపల్లి సాయి,చందమూరు నారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ బాలిరెడ్డి, మాజీ కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తం రెడ్డి, ముదిగుబ్బ వైసిపి నాయకులు ఇందుకూరి నారాయణరెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చీకట్లో పంచాయతీ జనరేటర్ మాయం

### - గోరంట్ల మేజర్ పంచాయతీలో షెట్టర్ ధ్వంసం చేసి చోరీ..ఇంటి దొంగల పనే అని అనుమానం

**గోరంట్ల, మే 18 ప్రభాతవార్త**




షెట్టర్‌ను పెకలించిన దృశ్యం

గోరంట్ల మేజర్ పంచాయితీ కార్యాలయంలో ఆదివారం రాత్రి చోరీ సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఒక జనరేటర్ మాయం కావడం జరిగింది. దుండగులు వెనకవైపు ఉన్న షెట్టర్‌ను ఇనుపరాడ్లతో పెకలించి లోనికి చొరబడి కొంతకాలంగా వాడుకలో లేని ఒక జనరేటర్‌ను అపహరించినట్లు సిబ్బంది తెలిపారు. అయితే జనరేటర్ ఉన్న హాల్‌లో సచివాలయానికి సంబంధించిన విలువైన అనేక కంప్యూటర్ పరికరాలు ఉన్నప్పటికీ వాటి జోలికి పోకుండా కేవలం వాడుకలో లేని జనరేటర్‌ను మాత్రమే దుండగులు ఎత్తుకెళ్ళడంపై పలు అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. పంచాయతీ కార్యాలయం సంబంధించిన తాళాలు ముగ్గురు వ్యక్తుల దగ్గర ఉంటాయని అయితే కార్యాలయంలో జనరేటర్ మినహా ఏ ఒక్క వస్తువు చోరీకి గురి కాలేదని ఈ సంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఈఓ సంజయ్‌నాయక్ తెలిపారు. అయితే జరిగిన చోరీలో ఇంటి దొంగల పాత్ర ఉందేమోనని కేవలం అక్కడ పడి ఉన్న జనరేటర్‌ను గుజిరీ కోసం చడీచప్పుడు కాకుండా తరలించి సొమ్ము చేసుకున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిగితే వాస్తవ విషయాలు వెలుగు చూస్తాయి.

# క్రీడా విజేతలకు జిల్లా కలెక్టర్ అభినందనలు

**పుట్టపర్ (కల్చరల్), మే 18, ప్రభాతవార్త**

అనంతపురం ఆర్‌డీటీ స్టేడియంలో జరిగిన శాప్ లీగ్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో శ్రీ సత్యసాయి జిల్లా అండర్ 15 బాలికల జట్టు విజేతగా నిలిచింది. విజేతలను సోమవారం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అనుమతితో శ్రీ సత్యసాయి జిల్లాలో 50 సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నారు. క్రీడా యాప్‌లో నమోదైన 1,692 మంది విద్యార్థులు (బాలురు, బాలికలు) ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ శిబిరాల్లో ఉత్సాహంగా శిక్షణ పొందుతున్నారు. శిబిరాలు నిర్వహిస్తున్న, కోచ్ లు, పీడీలు, పీఈటీలు, సీనియర్ ఆటగాళ్లకు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా క్రీడా పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ సువర్ణ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్ పాల్గొన్నారు.

04ATP18_04ATP18.qxd 18-05-2026 PM 11:00 Page 1



## ఉత్తమ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు - ఎమ్మెల్యే కాలవ


ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం మే 18 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు" అందించనున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. ఈ కార్యక్రమము రాయదుర్గం పట్టణంలోని జయంతి రాధాకృష్ణయ్యశెట్టి కళ్యాణ మండపంలో ఈ నెల 22 న నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. రాయదుర్గం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ల్లో చదువుతూ పదవ తరగతిలో 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రత్యేకంగా సన్మానించనున్నట్లు వెల్లడించారు.

అదేవిధంగా ప్రతి ఉన్నత పాఠశాల నుండి స్కూల్ టాపర్‌గా నిలిచిన విద్యార్థి, 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రధానోపాధ్యాయులు, వివిధ సబ్జెక్టుల్లో 100 శాతం ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను కూడా గౌరవించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివి రాయదుర్గం నియోజకవర్గ టాపర్‌గా నిలిచిన విద్యార్థికి తాను కోరుకున్న కళాశాలలో "కాలవ ఫౌండేషన్" ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ విద్యను ఉచితంగా అందిస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. సన్మాన గ్రహీతలకు శాలువా, మెమెంటోతో పాటు విద్యార్థులకు కళాశాలకు ఉపయోగపడే విధంగా బ్యాగ్‌లను కూడా అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందనే నమ్మకాన్ని ప్రజల్లో పెంపొందించేందుకు, ప్రభుత్వ విద్యార్థులను మరింత ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తపరిచారు. అదే రోజు సాయంత్రం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉప విద్యాధికారి లక్ష్మన్న, ఐదు మండలాల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలపై పెట్రోల్, డీజిల్ అదనపు భారం రూ.3,391 కోట్లు..!

**- చంద్రబాబు ప్రభుత్వంలో వ్యాట్ ఎక్కువగా ఉండటమే ఈ పరిస్థితికి కారణం - ఎన్నికల సమయంలో పన్నులు తగ్గిస్తామని మేనిఫెస్టోలో పెట్టి నేడు దాటవేత - మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి - ఉరవకొండలో ట్రాక్టర్‌కు తాళ్ళు కట్టి లాగుతూ వైఎస్సార్‌సీపీ వినూత్న నిరసన - పెట్రో, డీజిల్‌పై వ్యాట్ తగ్గించాలని తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత**


పెట్రోల్, డీజిల్ ధరల పెంపునకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల భారీ ప్రదర్శన


ట్రాక్టర్‌కు తాళ్ళు కట్టి లాగుతున్న దృశ్యం

ఉరవకొండ, మే 18 ప్రభాతవార్త

పెట్రోల్ డీజిల్ ధరల తాజా పెంపు, చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న వ్యాట్ ఎక్కువగా ఉండటంతో రాష్ట్రంలోని వాహనదారులపై ఏడాదికి 3,391 కోట్ల రూపాయల అదనపు భారం పడుతోందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయ కర్త వై.విశ్వేశ్వ రరెడ్డి వాపోయారు. పెట్రో ధరలు ఆంధ్రప్రదేశ్‌లోనే అధికంగా ఉన్నాయని పెట్రోల్, డీజిల్‌పై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న వ్యాట్‌ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ పల్లకార్డులను ప్రదర్శిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సోమవారం ఉరవకొండలో ట్రాక్టర్‌కు తాళ్ళు కట్టి లాగుతూ భారీ నిరసన ప్రదర్శన, తహశీల్దార్ కార్యాల యంవద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా లీటర్ పెట్రోల్‌పై 31శాతం, డీజిల్‌పై 22.25శాతం వ్యాట్ తోపాటు రోడ్డు డెవలప్‌మెంట్ సెస్‌ను అదనంగా వసూళు చేస్తున్నా రన్నారు. అధికారంలోకి వస్తే పెట్రో ధరలు తగ్గిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి చంద్రబాబు నేడు గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు లేకపోగా ప్రజలపై వ్యాట్ రూపంలో అదనపు భారం మోపుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు, నారా లోకేష్ ఏపీలో పెట్రోల్ ధరలు అధికంగా ఉన్నాయనని వాటిపై వేసే పన్నే అందుకు కారణం అంటూ టీడీపీ అధికా రంలోకి రాగానే పన్నులు తగ్గిస్తా మని ఊదర గొట్టి నేడు ప్రపంచ మార్కెట్‌లో చమురు ధరలు భారీగా పెరిగాయి, ప్రజలంతా పొదుపు పాటించేలా అవగాహన కల్పించాలని, పెట్రోల్, డీజిల్ ఆదా చేయాలని, తక్కువ దూరాలకు సైకిల్ వినియోగించాలని నిసిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. ప్రజలపై మోయలేని భారం మోపుతున్న కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఆందోళన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్, ఇతర బాదుడు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరుతూ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఈడిగ ప్రసాద్, మూలగిరిపల్లి ఓబన్న, జి.ఎర్రిస్వామిరెడ్డి, ఎం.అశోక్ కుమార్, ఏ.సి. ఎర్రిస్వామి, ఎస్. తిప్పయ్య, ఎం.బసవరాజు, కె.గోవిందు, జోగి వెంకటేష్, డిష్, సురేష్, మల్లెల జగదీష్, బి.ఆసీఫ్, జి.వన్నూరుసాబ్, పి. శర్మన్, సుద్దల వెంకటేశ్వర్లు యాదవ్, బి.యోగేంద్రరెడ్డి, మేకల సిద్దప్ప, బి.రాజేష్, వెంకటరెడ్డి, సోమశే ఖర్‌రెడ్డి, కరణం భీమరెడ్డి, జోగి భీమా, కరూరు వెంకటేష్, చిన్న భీమా, ఉలిగప్ప, కోలేగుండ్ల శేఖర్, మహానంది, వడ్డే ఆంజినేయులు, రమేష్, వేమన్న, మీరంబాషా, పురుషోత్తం, రామకృష్ణ, షాబుద్దీన్, మల్లికార్జున, రాకెట్ల నాగరాజు, నాగరాజు నాయక్, బసవరాజు, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన ధరల పెంపుపై వైకాపా నిరసన


తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వస్తున్న వైకాపా నాయకులు


రెవెన్యూ అధికారులకు వినతి పత్రమిస్తున్న వైకాపా నాయకులు

తాడిపత్రి, మే 18, ప్రభాతవార్తః

ప్రభుత్వం తీసుకున్న ఇంధన ధరల పెంపు నిర్ణయంపై సోమవారం వైకాపా శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. తమ పార్టీ అధినేత వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి ఆదేశాల మేరకు, తాడిపత్రి నియోజకవర్గ వైకాపా బాధ్యు లు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సూచనల మేరకు ఆ పార్టీ నాయకు లు, కార్యకర్తలు పార్టీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ర్యాలీగా తరలివచ్చారు. రాష్ట్రంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించి ప్రజలపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించాలని వైకాపా నాయకులు డిమాండు చేశారు. ఇప్పటికే నిత్యా వసర ధరలు, విద్యుత్తు ఛార్జీలు, రవాణా ఖర్చులు పెరిగి సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు కుదేలవు తున్న తరుణంలో ఇంధన ధరల పెంపు ప్రజల నడ్డివిరుస్తోందని వారు అన్నారు. ఇంధన ధరల పెంపుతో రైతులకు సాగు ఖర్చులు పెరగడం, ఆటో, క్యాబ్, లారీ సిబ్బంది జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపడం వంటి సమస్యలు తలెత్తుతాయని వారు తెలిపారు. తద్వారా నిత్యావసర ధరలు మరింత పెరిగి ప్రజా జీవనం మరింత కష్టసా ధ్యంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన ధరలను వెనక్కు తీసుకోవాలని, లేకుంటే ప్రజల తరపున మరింత విస్తృతంగా ఆందోళనలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరి ంచారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నేపథ్యంలో తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాల యంలోని రెవెన్యూ అధికారుల కు అందజే శారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పేరం స్వర్ణలత, భోగాతి బ్రహ్మానందరెడ్డి, కంచం రామ్మోహ న్‌రెడ్డి, కేశవరెడ్డి, డీవీ కుమార్, ఆర్‌సీ ఓబుళరెడ్డి, చిక్కేపల్లి అశోక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్, జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్**


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

అనంతపురము కలెక్టరేట్ మే 18 ప్రభాతవార్త

జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పర్యాటక అభివృద్ధి కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కొనకొండ్ల వద్దనున్న జైనుల జంబు ద్వీప చక్రం అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని, దీనిపై జైనులతో ఆర్కియాలజీ అధికారులు సమావేశం నిర్వహించాలన్నారు. నగరంలోని శిల్పారామంలో మాస్టర్ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేయించాలని, అక్కడ అవసరమైన చేతివృత్తులు, ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఓబులమ్మ, డ్వామా పిడి సలీం భాష, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, డీఈవో ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఎస్ఈ రాజశేఖర్, ఈఈ షాకిర్, పర్యాటక శాఖ సిబ్బంది దీపక్, సాయి కిరణ్, కమిటీ సభ్యులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిఎస్టీ వసూళ్లను త్వరితగతిన చేపట్టాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్


జీఎస్టీ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ మే 18 ప్రభాతవార్త

ఆయా శాఖల పరిధిలో పెండింగ్ లేకుండా జీఎస్టీ వసూళ్లను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జీఎస్టీ వసూళ్లపై జిల్లా కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల పరిధిలో చేపట్టిన పనులు, అరియర్స్ కి సంబంధించి రావాల్సిన జీఎస్టీ బకాయిలను త్వరగా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జీఎస్టీపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ ఇందుకూరి హేమ, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీఈవో ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, ఎల్డి ఎం, కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషన ర్లు, జిల్లా ఆడిట్ అధికారి, మైన్స్ ఎడి, తదితరులు పాల్గొన్నారు

## పార్టీకి కార్యకర్తలే బలం - క్షేత్రస్థాయి సమస్యలపై మంత్రి సవిత ఆరా


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి

పరిగి మే 18( ప్రభాత వార్త):

పరిగి మండల పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత సోమవారం సమావేశమయ్యారు. సమస్యలపై ఆరా తక్షణ ఆదేశాలు: ఈ సందర్భంగా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. స్థానికం గా ఉన్న క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.' 'కార్యకర్తలే పార్టీకి ప్రధాన బలం": పార్టీ బలోపేతానికి కార్యకర్తలే ప్రధాన బలమని మంత్రి స్పష్టం చేశారు. "ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో, బాధ్యతతో పనిచేయాలి. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా కార్యకర్తలు ఉండాలి" అని సూచించారు. సంక్షేమ పథకాలపై దిశానిర్దేశం: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్లు, మహిళలకు ఫ్రీ బస్, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభ వ వంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. "అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందేలా క్షేత్రస్థాయిలో కృషి చేయండి" అని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల అభి.ప్రాయాలు, సూచనలు స్వీకరి ంచిన మంత్రి సవిత, పార్టీ అభివృద్ధికి అందరూ కలిసి కట్టుగా, సమష్టిగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ఆర్టీసి పరిరక్షణకు ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

**- ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ కలెక్టర్‌కు వినతి**


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

అనంతపురం మే 18 ప్రభాతవార్త

.ప్రభుత్వ ప్రజా రవాణా సంస్థ (ఆర్టీసి)ని పరిరక్షించాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటి వినతిపత్రం అందజేసింది. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల దినోత్సవంను పురస్కరించుకుని యూనియన్ జోనల్ కార్యదర్శి పి.ఎస్.ఖాన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, కె.కొండయ్య, జెఏసి చైర్మన్ దివాకర్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా రవాణా సంస్థలో సుధీర్ఘ కాలంలో ప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్టీసి మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ-శక్తి పథకం విజయవంతం చేస్తూ ఉద్యోగులు ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో అధికారంలో విఫలమౌతున్నా రన్నారు. ఆర్టీసి కేంద్రం ఆదేశాల మేరకు ఎలక్ట్రికల్ బస్సులు ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామని అయితే ప్రభుత్వ సహకారంతో ఆర్టీసి సంస్థ పర్యవేక్షణలో నిర్వహణ సాగించాలని, ప్రవేటు ఆపరేటర్లకు డిపోలను అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మహిళల ఉచిత ప్రయాణం తర్వాత గణనీ యంగా ప్రయాణికుల సంఖ్య పెరిగిపోతున్న ఉద్యోగుల ఎంతో సహనంతో విధుల నిర్వర్తిస్తున్నప్పటికి అక్క దక్కడ ఘర్షణలు చోటుచేసు కుంటుండం శోచనీయమన్నారు. ఇలాంటి తరుణంలో కొందరు అధికారులు ఉద్యోగుల పట్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడతుండడం వల్ల మానసికంగా ఎంతో ఇబ్బందులకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగులకు చెల్లించాల్సిన నైట్ హాల్ట్ అలవెన్స్ అరియర్స్ బకాయిలు చెల్లించాలని, 12వ పి ఆర్‌సి కమిషన్ నియమించి ఉద్యోగులకు ఐఆర్ ప్రకటిం చాలని, ఈహెచ్ఎస్ పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులకు ప్రభుత్వ శాఖల్లో పనిచేసేవారి తరహాలో వేతనాలు అందించాలని, రిటైర్డ్ ఉద్యోగుల అందించాల్సిన బకాయిలు తక్షణం చెల్లించాలన్న తదితర డిమాండ్లతో కూడిన వినితపత్రంను అందజేశారు.

## చెత్తకు కూడ పన్ను విధించిన ఘనత వైసీపీదే..

**- వైసీపీ ధరల పెంపుదల పై నిరసనలు వ్యక్తం చేయడం హాస్యాస్పదం - టిడిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ**


బండి ఆదినారాయణ

బుక్కరాయసముద్రం మే 18 ప్రభాతవార్త

ఇంటి బయట పడేసే చెత్తకు కూడ పన్నువిధించిన ఘనత వైసీపీదే పెట్రోల్ డీజల్ ధరల పై నిరసన వ్యక్తం చేయడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బండి ఆదినారాయణ అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లడుతూ గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పెట్రోల్ ధర 90 నుండి 95 రూపాయల మధ్య ఉండేది 2021 సంవత్సరం ముగింపు నాటికి 110 నుండి 120 రూపాయలు పెంచిన ఘనత మీ వైసీపీ హయాంలోనే జరిగింది.

చెత్తపన్ను వేసిందికూడ వైసీపీ ప్రభుత్వంలోనే, మూడు రాజదానుల పేరిట 5 సంవత్సరాలు కాలయాపనతో ప్రజలను రాష్ట్రాన్ని అభివృద్ధిచేయడంలో పూర్తిగా విస్మరించిందన్నారు. ఆ నాడు మీ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ మా నాయకుడు బాదుడే బాదుడు కార్యక్రమం పేరిట టిడిపి పిలుపునిచ్చి మీ ప్రభుత్వ పనితీరును ఎండగట్టిన విషయం మర్చిపోయారా, ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఫైటర్ జెటన తయారీ కేంద్రాన్ని తీసుక రావడం తోపాటు కియా ఫ్యాక్టరీ ద్వారా అభివృద్ధి అంటే ఏమిటో తెలియజే సినది టిడిపి కాదా, రాష్ట్రం కూటమి ప్రభుత్వం లో అభివృద్ధి చెందుతుంటే వాటిని చూసి ఓర్చుకోలేక కూటమి ప్రభుత్వంను విమర్శిస్తున్నారు. పెట్రో ల్ డీజల్ ధరలు కేంద్రం ఎందుకు పెంచవలసి వచ్చిందో మీకు తెలియదా అని అన్నారు.

## కూటమి ప్రభుత్వంలో పెట్రల్ ధరల మంట

**- పెట్రోల్ ధరలు ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికం - నియోజకవర్గ పరిశీలకులు ఎల్.ఎం.మోహన్‌రెడ్డి**


ర్యాలీ చేస్తున్న వైఎస్ఆర్‌సిపి శ్రేణులు


తశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలు

శింగనమల, మే 18 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరశిస్తూ సోమవారం వైఎస్ఆర్‌సిపి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటోను లాగుతూ వినూత్నంగా నిరసన తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలం టూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రబాబు ప్రభుత్వం మరో బాదుడే బాదుడు కార్యక్రమం మొదలు పెట్టిందని సూపర్ సిక్స్ తరహాలో మరో మోసానికి పాల్పడిందన్నారు. అధికారంలోకి వస్తే పెట్రోల్ ధరలు తగ్గిస్తామని మేనిఫెస్టోలో పెట్టి అన్నింటిలాగే ఈ విషయాన్ని కూడా గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్రంలో ఒకవైపు సంక్షేమ, అభివృద్ధి పథకాలు లేవు, గత ప్రభుత్వం చేసిన పథకాలను రద్దు చేయడమే కాకుండా ఇప్పుడు పెట్రో బాదుడితో వాహన దారుల నడ్డి విరుస్తోందని అన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు, నారా లోకేష్ ప్రజలను నమ్మించేందుకు మేనిఫెస్టోలో పెట్టి కూడా ప్రజలను నిండా ముంచారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్, ఇతర బాధుడు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి, తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి, కొర్రపాడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, వీరాంజినేయులు, మండల కన్వీనర్ ఆలమూరు పరందామరెడ్డి, యల్లారెడ్డి, చెన్నంపల్లి గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, శెట్టిపల్లి నరసిం హారెడ్డి, ఆంజినేయులు, పార్వతి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బండి శ్రీనివాసులు, ఎన్.వి.నారాయణ, శివమ్మ, రామకృష్ణరెడ్డి, శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు పూడిక మట్టిని వ్యాపారంగా మార్చకుండా చర్యలు చేపట్టండి

**- గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందించిన బిజెపి నేతలు**


ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి శ్రేణులు

అనంతపురం సిటీ, మే 18 ప్రభాతవార్త

నీటి సంరక్షణ చర్యలలో భాగంగా చెరువులలో చేపడుతున్న పూడిక తీత మట్టిని వ్యాపారంగా మార్చకుండా చర్యలు చేపట్టాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి, జనతావారధి జిల్లా కన్వీనర్ నాగేంద్రలు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ.. జిల్లాను చెరువుల ఆక్రమణలు అధికమయ్యాయని, చెరువుల చుట్టూ పెన్సింగ్ వేయించి వాటిని సంరక్షించాలని సూచించారు. రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ.. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా చెరువులలో తీస్తున్న మట్టిని రైతులతోపాటు కుమ్మర వృత్తి చేసేవారికి ఉచితంగా సరఫరా చేయాలని సూచించారు. చెరువులలో పూడిక తీత వల్ల సాగునీటి వనరులు భూగర్భ జలాల పునరుద్ధరణ, వర్షపు నీటి నిల్వ, గ్రామ పర్యవరణ, సమతుల్య పర్యవేక్ష ణకు కీలక పాత్ర పోషిస్తా యన్నా రు. ఎన్నో ఏళ్లగా పేరుకు పోయిన పూడిక తీతను తొలగించడం వల్ల చెరువులలో నీటి నిల్వ సామర్థ్యం కూడా పెరుగుతుందన్నారు. అ యితే పారదర్శికంగా చెరువు పూడిక తీత పనులు చేపట్టాలని, చెరువులో పూడిక తీత కొందరికి వ్యాపారం కాకుండా చూడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జనతా వారధి కో కన్వీనర్ కేశవనాయక్, బిజెపి ఉపాధ్య క్షు లు నాగరాజు, సీనియర్ నాయ కులు రత్నమయ్య, ఎస్సీ మోర్చ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్, ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున, కార్యదర్శులు గణేష్, నరేంద్ర, కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను ఆటో మిషన్ చేయడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది - ఉద్యాన శాఖ అధికారి శైలజా


ఎండిన చీనీ తోటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి శైలజా



రైతులతో మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి

శింగనమల, మే 18 ప్రభాతవార్త

డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థను ఆటో మిషన్ చేయడం ద్వారా నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుందని అంతేకాకుండా శ్రమ, సమయం, విద్యుత్‌ఖర్చు తగ్గుతుందని ఉద్యానశాఖ అధికారి శైలజా తెలిపారు. ఆమె సోమవారం మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం, నాగలగుడ్డం తాండ గ్రామాల పరిధిలోని చీనీ తోటలను సందర్శించి రైతులకు తగు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక హెక్టారుకి అంచనా మొత్తం 40వేలు అయితే ప్రభుత్వం 22వేలు సబ్సిడి ఇవ్వడం జరుగుతుందని, డబుల్ లేయర్ డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ద్వారా ప్రతి మొక్కకు నీరు అందుతుందన్నారు.

దిగుబడి, నాణ్యత పెరుగుతుందని తెలిపారు. ఫారం పాండ్లు తవ్వుకోవడం వల్ల కరువు సమయంలో కీలకమైన తడి, నీటి సరఫరా చేసుకోవచ్చు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చున్నారు. 20 మీటర్ల వెడల్పు, 20 మీటర్లు గల ఫారం పాండ్లకి ఉద్యాన శాఖ ద్వారా 50 శాతం సబ్సిడి ఉందన్నారు. గ్రీడ్ మ్యాట వేసుకోవడం వల్ల గడ్డి పెరగకుండా నివారిస్తుంది, నష్టాన్ని తగ్గిస్తుందన్నారు. నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ సిబ్బంది మల్లేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామన్న హామీ ఏమైంది చంద్రబాబు

**- మరోసారి ప్రజలపై బాధుడు - వైసిపి నేతల విమర్శ**


ఆర్డిఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి శ్రేణులు

అనంతపురం సిటీ, మే 18 ప్రభాతవార్త

గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామన్న హామీ ఏమైందన్న చంద్రబాబునాయుడు అని వైసిపి నేతలు ప్రశ్నించారు. పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ వైసిపి నేతల ఆధ్వర్యంలో నగరంలోని లలిత కళా పరిషత్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నాను వైసిపి నేతలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలపై అదనపు భారాన్ని మోపుతూనే ఉన్నారని విమర్శించారు. రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్న నేపథ్యంలో డీజిల్, పెట్రోల్ ధరల పెరడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతూ వారి నడ్డిని విరుస్తున్నారని వారు మండి పడ్డారు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతి నిధు లు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులను బురిటీ కొట్టిస్తున్న కన్సల్టెన్సీపై చర్యలు తీసుకోండి

అనంతపురం కల్చరల్, మే 18 ప్రభాతవార్త

ఉచిత హాస్టల్, గేవర్న మెంట్ సీటు పేరుతో విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్న విజయ్ వినయ్ కన్సల్టెన్సీ నిర్వాహకులు, టెలీకాలర్లపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఎన్ టౌన్ పోలీస్‌స్టేషన్ సోమవారం ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ..టెలికాలర్ల ద్వారా ఒత్తిడి మాయమాటలు ఈ కన్సల్టెన్సీ యాజమాన్యం ఇచ్చే భారీ ఇన్సెంటివ్లలకు ఆశపడి, ఇక్కడ పనిచేసే విద్యావంతులైన టెలీకాలర్లు విద్యార్థుల ఫోన్ నంబర్లకు పదేపదే ఫోన్లు చేస్తున్నారు. పాలిసెట్ రాసిన విద్యార్థులను టార్గెట్ చేస్తూ.. గవర్నమెంట్ పాలిటిక్నిక్ కాలేజీల్లో ఉచితంగా సీటు ఇప్పిస్తాం, సీట్లు అయిపోతున్నాయి" అంటూ తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను తరచూ ఫోన్ చేసి మోటివేషన్ చేస్తూ బురిటీ కొట్టిస్తున్నారని వారు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తూ, తప్పుడు వాగ్దానాలతో మోసాలకు పాల్పడుతున్న విజయ్ వినయ్ కన్సల్టెన్సీ యాజమాన్యంపై, అలాగే వారికి సహకరిస్తూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్న టెలికాలర్ల అందరిపై తక్షణమే దర్యాప్తు జరిపి, చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. పేద, మధ్యతరగతి విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా వారు కోరారు.